


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 6 మార్చి 2025

# ఈనెల 31 వరకు 25 శాతం రాయితీతో

## అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




- పనిచేయని సిబ్బంది పై చర్యలు
- హెచ్ఎండిఏ పరిధి చెరువులు కుంటలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి
- హెచ్ఎండిఏ , మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష.



- మున్సిపాలిటీలలో 100% పన్నులు వసూలు చేయాలి
- మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్ లతో ప్రతిరోజు రివ్యూ చేయాలి
- ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు కావాలి

మిగతా 4లో

# క్రీడా పోటీలతో మహిళలు ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి అన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని ముందస్తుగా జిల్లాలోని మహిళా ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో వివిధ అంశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళలతో కలిసి

మిగతా 7లో

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ అనురాధ

- పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
- పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ - 2023 అమలు




మిగతా 8లో

# సెప్టిక్ ట్యాంకర్ లో గంజాయి.. అక్రమ రవాణా...




మిగతా 8లో

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

# ఎండిన పంటకు నష్టపరిహారం చెల్లించాలి

## : సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్



సూర్య మెజర్ న్యూస్ కొమురవెల్లి: కొమురవెల్లి మండలంకు తలమానికగా ఉన్న తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నింపి రైతుల వరి పొలాలకు సాగునీరు అందించాలని కోరుతూ కొమురవెల్లి మండల MRO ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తి రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతుల పోరాటాల ఫలితంగా నిర్మించిన తపస్ పల్లి రిజర్వాయర్ కొమురవెల్లి చేర్యాల మద్దూరు దూల్మిట్ట మండలాల ప్రజల సాగు త్రాగు నీటిని అందించాలని ఉద్దేశం తో నిర్మించారని కానీ నేడు ఈ ప్రాంత ప్రజల పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు కాంగ్రెస్ నాయకులు వరి పొలాలు ఎండిపోతుంటే ఎందుకు కండ్లు కనిపించడం లేదా అని ఆయన అన్నారు ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటుకొని పోతుంటే రైతులు ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారని వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయని వెంటనే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు ఎండిపోయిన పంటకు నష్ట పరిహారం ఎకరాకు 50000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం దేవాదుల డీఈ తో ఫోన్లో మాట్లాడగా త్వరలో నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడం తో ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో సీపీఎం కొమురవెల్లి మండల కార్యదర్శి తడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగా కృష్ణారెడ్డి,దాసరి ప్రశాంత్ మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి తాడురి మల్లేశం బక్కెలి బాలకిషన్ నీల భిక్షపతి ,సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, సొక్కం ప్రశాంత్ బాబు ,తాడురు నరేష్ ,రాజు ,దాసరి శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

# పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ తో వినియోగ దారుల అవస్థలు

కొండాపూర్ మేజర్ న్యూస్: అనంతసాగర్ సైదాపూర్ మారేపల్లి లో పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పనిచేయక వినియోగదారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ మారేపల్లి సైదాపూర్ గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పనిచేయక ఫోన్లు మాట్లాడడానికి వినియోగదారులు అంతారాయంతో సతమతమవుతున్నారు. ఇంటర్నెట్ సిగ్నల్స్ కూడా గ్రామాల్లో పని చేయక ఇళ్లలో ఫోన్లు రాక అవస్థలు పడుతున్నామని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ వినియోగదారులను పెంచాలని చూస్తున్న కింది స్థాయిలో సర్వర్ నెట్ వర్క్ పనిచేయక బిఎస్ఎన్ఎల్ వైపు వినియోగదారులు ఆసక్తి చూపకపోవడానికి బిఎస్ఎన్ఎల్ అధికారుల పనితీరు నిదర్శనంగా చెప్పు కోవచ్చు. పది రోజులుగా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ గ్రామాల్లో రావడంలేదని ఇంటర్నెట్ అసలే పని చేయడం లేదని సైదాపూర్ బిఎస్ఎన్ఎల్ కస్టమర్లు చెబుతున్నారు. బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో మొబైల్ ఫోన్ లో ఉన్న లాభం లేకుండా పోతుందని సెల్ ఫోన్ నెట్ , సిగ్నల్స్ మరమ్మతులు చేయాల్సిన బిఎస్ఎన్ఎల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనంతసాగర్, మారేపల్లి, సైదాపూర్ లో బిఎస్ఎన్ఎల్ మెరుగుపరచాలని మొబైల్ వినియోగ దారులు కోరుతున్నారు.



# డాక్టర్ గదరాజు చందు ను అభినందించిన మాజీ సీఎం కేసీఆర్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన డాక్టర్ గదరాజు చందును టీఆర్ఎస్ అదినేత, మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు. గదరాజు చందు ఇటీవల ఓయూ ప్రొఫెసర్ ఎం.గోనా నాయక్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో దొమ్మర కులస్తుల సంస్కృతి, సాహిత్య పరిశీలన అంశం పై పరిశోదన పూర్తి చేసి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సంబందిత సిద్దాంత తొలి గ్రంథాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి చందు అందజేసి పరిశోధన విషయాలను వివరించారు. అనంతరం కేసీఆర్ స్పందిస్తూ తెలంగాణ ఆదిహిందూ జాతికులాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డలపై ఉందని, గ్రామీణ ప్రాంత బిడ్డగా అరుదైన పరిశోధన జరిపిన చందును అభినందించారు. ఆయనవెంట రాళ్లబండి చందు, బొంగురం జితేందర్ రెడ్డి తదితరులు కెసీఆర్ ను కలిసిన వారిలోఉన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆశీస్సులు

## : మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైబు పటిల్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలులి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సంగారెడ్డి జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మైబు పటిల్ ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్లి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మరియు టిఆర్ఎస్ యువ నాయకులు మైబు పటేల్ కోరారు.



# చిత్రలేఖన పోటీల్లో ఓడిఎఫ్ విద్యార్థుల ప్రతిభ




కంది మేజర్ న్యూస్...సంగారెడ్డి జిల్లా కంది మండలం విద్యార్థులు రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని సృజన ప్రథమ స్థానం, 8వ తరగతి విద్యార్థి మనోహర్ తృతీయ స్థానం సాధించి మెప్పించారు. విద్యార్థులకు అభినందనలు ఈ విజయాన్ని గర్వంగా ప్రకటించిన ప్రధానోపాధ్యాయులు జయంతి, విద్యార్థుల కృషిని ప్రశంసించారు. పోటీకి సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందనలు అందుకున్నారు.

**సృజనాత్మకతకు గుర్తింపు** పోటీలో భద్రతపై అవగాహన, దేశభక్తి, సృజనాత్మకత ప్రధాన ప్రమాణాలుగా ఉండగా, ఓడిఎఫ్ పాఠశాల విద్యార్థుల చిత్రాలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. విజేతల విజయంతో పాఠశాల వాతావరణం హర్షాతిరేకాలతో మార్మోగిపోయింది.విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పోటీల్లో విజయం భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను అందిస్తుందని, వారి కళాశిల్పానికి ఇది తొలి మెట్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# వేసిన వారం రోజులకే తారు రోడ్డు పగుళ్లు

## నాణ్యత ప్రమాణాలను మరిచిన హెచ్ కె ఆర్ రోడ్డు సంస్థ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెచ్ కె ఆర్ రోడ్డు సంస్థ,ఇటీవల కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆర్ఓబి రాజీ రహదారిపై గుంతలు గుంతలుగా మారిన రోడ్డుపై గతంలో సూర్య దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందించనా హెచ్ కె ఆర్ రోడ్డు సంస్థ పాత తార్ రోడ్డును తొలగించి నూతన రోడ్డు మరమ్మతులు చేపట్టారు.వేసిన వారం రోజులకే రోడ్డు అక్కడక్కడ పగుళ్లు రావడం చూసి మోటార్ సైకిల్,కార్ వాహనదారులు గ్రామస్తులు వాబోతున్నారు.రోడ్డు పగుళ్లు రావడంతో మోటార్ సైకిల్ కార్లు అదుపుతప్పి ప్రమాదాలు గురవుతున్నారు.ఇకనైనా ఆర్ అండ్ బి,అధికారులు హెచ్ కె ఆర్ రోడ్డు సంస్థ స్పందించి నాణ్యత ప్రమాణాలను పాటించి పట్టిష్టమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు.

# వట్టిపల్లి ముస్లిం సోదరులకు, వంట పాత్రలు అందించిన ,పి, వినయ్ గౌడ్



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండల కేంద్రం లో గల జమియా మసీదులో రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేస్తున్నారు. దీక్ష అనంతరం ఒక్కపొద్దు ఇడుస్తారు .ముస్లిం సోదరులందరు వంటలు చేసి భోజనం చేస్తారు. వంట చేసుకోవడానికి కావలసిన వంట పాత్రలు ,ఇతర సామాగ్రిని ముస్లిం సోదరులు అడిగిన వెంటనే వట్టిపల్లి మండల కాంగ్రెస్ యువ నాయకులు, పెద్ద పట్ల వినయ్ గౌడ్, ఇప్పించినారు .అందుకుగాను ముస్లిం సోదరులు సాధకలి, మోయిన్, కాజా, ఇస్మాయిల్, అఫ్సర్,మొదలగువారు, వినయ్ గౌడ్ కు, ధన్యవాదములు తెలిపినారు.

## వట్టిపల్లి ,నాగులపల్లి హనుమాన్ మందిరం పునర్నిర్మాణానికి,
# 51 వేల రూపాయలు విరాళంగా అందజేసిన, మఠం బిక్షపతి

వట్టిపల్లి, మేజర్ న్యూస్ : నాగులపల్లి గ్రామంలో సోమవారం నాడు హనుమాన్ మందిర పునర్నిర్మాణానికి ,రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,మఠం బిక్షపతి 51000 విరాళంగా అందజేసినారు. వట్పల్లి రవి సెట్, 11 వేల రూపాయలు అందజేసినారు .బిక్షపతి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈయొక్క కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు , మాజీ ఎంపీపీ ,నర్సింలు, బుద్ధి రెడ్డి, పత్రి నర్సింలు ,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బిసి కులగణతో సామాజిక న్యాయం

## లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ : నీలం మధు ముదిరాజ్



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన చారిత్రాత్మక నిర్ణయం బిసి కులగనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండెట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బుధవారం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... జనాభా అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని -ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కులగనన చేపట్టి చారిత్రాత్మకమైన



నిర్ణయం తీసుకుందని ఆయన కొనియాడారు. బిసి కులఘన తో బీసీలలో ముదిరాజులు అగ్రభావంలో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానానికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాది మందితో బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, బాబన్న ,గుండ్లపల్లి శ్రీనివాస్, సంతోష్ ,జగన్మోహన్ వెంకటేష్, పాండు, లాలాపేట లల్లు, నీలకంఠ వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల గుండా హైవే రోడ్డు వేయద్దు

### -నేషనల్ హైవే పనులను అడ్డుకున్న చిన్నగుండవెల్లి గ్రామస్తులు.. -అలైన్మెంట్ మార్చాలని ఎమ్మార్వో వెంకట్ రెడ్డి కి వినతి



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:ఇప్పటికే కాల్వల నిర్మాణం పేరుతో తమ భూములను లాక్కున్నారని, మళ్లీ నేషనల్ హైవే పేరుతో తమ భూముల గుండా నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేపట్టొద్దని చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామంలో సూర్యాపేట నుండి సిరిసిల్ల వరకు చేపడుతున్న నేషనల్ హైవే 365 బి రోడ్డు పనులలో భాగంగా భూ సర్వే కోసం వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో తమ గ్రామం లో కాలువల నిర్మాణం కోసం, విద్యుత్ టవర్ల నిర్మాణం కోసం భూమిని కోల్పోయామని, ఇప్పుడు మళ్లీ నేషనల్ హైవే పేరుతో తమ భూములను లాక్కుంటే చావే గతి అని వాపోయారు. రోడ్డు నిర్మాణాన్ని తమ విలువైన భూముల నుండి కాకుండా, అలైన్మెంట్ మార్చి ఊరు చివర నుండి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మండలంలో పుల్లూరు, చిన్న గుండవెల్లి గ్రామాల మీదుగా నేషనల్ హైవే రోడ్డు వెళుతుందని, కాగా ఇప్పటికే పుల్లూరు గ్రామంలో ఐదు కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయిందని, చిన్న గుండవెల్లి గ్రామంలో 3.9 కిలోమీటర్లు హైవే పోవాల్సి ఉండగా, ఇప్పటికే రెండున్నర కిలోమీటర్ల మేర సర్వే పూర్తయిందని, మరో కిలోమీటర్ పైచిలుకు సర్వే మిగిలిపోయిందని, ఆయా భూములకు చెందిన రైతులు సర్వేకు అడ్డు తగలడంతో తాత్కాలికంగా సర్వేను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ విషయంను పై అధికారులతో చర్చించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఎమ్మార్వో వెంకటరెడ్డి సూచన మేరకు గ్రామంలో ఎలాంటి గొడవలు తలెత్తకుండా ముందస్తుగా రూరల్ సీఐ శ్రీను,ఎస్సై అపూర్వ రెడ్డి ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు మాలిస్ రాజిరెడ్డి, రామచంద్ర రెడ్డి, దుర్గా రెడ్డి, కోటగిరి మల్లేశం, కోటగిరి ఎల్లయ్య, పుల్లగుర్ల ఎల్లారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, సురేష్ పంతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలో సీసీ రోడ్డు వెయ్యండి మహాప్రభో

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తిలో ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ మేరకు కాలనీలో రోడ్ల పరిస్థితి మరి దారుణంగా మారిందని రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేలా సిసి రోడ్డు వేయాలని స్థానికులతో కలిసి మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్ మున్సిపల్ కమిషనర్ను వార్డు లో పర్యటించలని కోరారు . రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని,ఈ వీధిలో ఇప్పటివరకు అసలు సిసి రోడ్ వేయలేదని కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కల్పనకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బస్తీ వాసులు, నవీన్, శ్రీను, మధు, రాములు, పాల్గొన్నారు.



## వట్టిపల్లి మండల,నూతన ఎంపీడీవోగా , బాధ్యతలు చేపట్టిన అంజయ్య



వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్: వట్పల్లి మండల ఎంపీడీవో గా పనిచేసిన ,శ్రీమతి శశి ప్రభ ,సెలవు పై వెళ్లడం చేత, వారి స్థానంలో, కోహిర్ మండలంలో, సూపరిండెంట్ గా పనిచేసిన అంజయ్య ,వట్టిపల్లి మండల ఎంపీడీవోగా నేడు బాధ్యతలు చేపట్టినారు. ఎంపీడీవో అంజయ్య మాట్లాడుతూ ,మండల అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా నసీరుద్దీన్ ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు, పాల్గొన్నారు.

## పెద్దమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: పెద్దమ్మ కరుణాకటాక్షాలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, అమ్మవారి దయతో అందరికీ శుభం కలగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు. సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మగుడి వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హరీశ్రావు మాట్లాడుతూ పెద్దమ్మ దయతో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం అవుతుందన్నారు. అమ్మవారి దీవెనతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.50వేలను ముదిరాజ్ కుల సంఘ పెద్దలకు అందజేశారు. అంతకముందు హరీశ్రావుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీదేవిచందర్ రావు, తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాలనీలో దోమల నివారణ చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో కమిషనర్ పి. మధు సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ దోమల నివారణ చర్యలో భాగంగా ఫాగింగ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి చుట్టుపక్కల బహిరంగ ప్రదేశాలు ఖాళీ ప్రదేశాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా స్థానికులు సహకరించాలని సూచించారు.దోమల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శీ వీరభద్రేశ్వర ఆలయ దేవస్థానం నందు దుకాణాల వేలం పాట

రాయికోడ్, మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గల శ్రీ వీరభద్రేశ్వర ఆలయ దేవస్థానం అందు ఉన్న పూజ సామగ్రి మరియు దుకాణాలు ఈనెల 10 తేదీన వేలంపాట ఉన్నందున వలన ఆసక్తి ఉన్నవారు డిపాజిట్ 10 వేల రూ.చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈఓ శివరుద్రప్ప,ఆలయ కమిటీ సభ్యులు ఆసక్తిగల ఉన్నవారు ఈ యొక్క వేలంపాటలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం నాడు తెలిపారు.

సూర్య
గురువారం
6 మార్చి 2025

# పశువులకు వ్యాధులు చూడకుండా ముందస్తు జాగ్రత్త

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...పాడిపశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వ్యాక్సినేషన్ లు చేయాలని పశువైద్య అధికారులకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మండలంలోని మాసాయిపేట లో ఉన్న పశు వైద్యశాలను, బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.





పశువులకు వ్యాధులు రాకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పరి శీలించారు. పశువైద్య శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

### ✦ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ,ది ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 34వేల 614 బండి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు



తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరాం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఈనెల 31 వరకు 25 శాతం రాయితీతో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20 24 లో ప్రభుత్వం జారితే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదరఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు . ఎల్ఆర్ఎస్ ప్లాస్ట రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు కనుబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నీ నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా లో ని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స వాటర్ బిల్స్ 100% వసూలు చేయాలన్నారు బిల్ కలెక్టర్ లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మేమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4





మున్సిపాలిటీలలో జిపి ల నుండి అసెస్మెంట్ కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలన్నారు . హెచ్ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు , తహసీల్దార్లు , మునిసిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై అధికారులు

## అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ తాగునీటి సమస్యపై అధికారులు ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కోరారు బుధవారం నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో ఎండా కాలంలో నీటి ఎద్దడి ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, తాను ఈఎన్సీని కోరానన్నారు. ఈమేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉండడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు.ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరంచ పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు ఎన్రూట్ గ్రామాలకు నీటిని సరఫరా చెయ్యచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ తాజా మాజీ సర్పంచ్ పరశురాం న్యాయవాది సంగన్నా తదితరులు పాల్గొన్నారు

# బాలికల ఉన్నతపాఠశాలలో

## ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం

## - ఎన్.శంకర్, సదాశివపేట మండల విద్యాధికారి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి యన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి ఎక్కువమంది విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని, స్టూడెంట్స్ ఏ స్థానంలో ఉన్న పాఠశాలలో చదువు చెప్పిన టీచర్స్ ను మర్చిపో వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం జయసుధ, టీచర్స్, సిఆర్పిలు రాజేశ్వర్,సరస్వతి, మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాతంగా ఇంటర్ పరీక్షలు..

## -ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. జనరల్ విభాగంలో 156 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరనట్టు, ఒకేషనల్ విభాగంలో నూరు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల నిర్వహణాధికారి తెలిపారు.

# ఓడిఎఫ్ కార్మికుల సమస్యలను రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా : బండి సంజయ్



కంది మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఎద్దు మైలారంలోని ఓర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఓడిఎఫ్) కార్మికుల సమస్యలను రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. బుధవారం నాడు ఓడిఎఫ్ కర్మాగార బిఎంఎస్ శాఖ అధ్యక్షుడు ఈశ్వరయ్య నేతృత్వంలో కరీంనగర్లోని మంత్రి కార్యాలయంలో కార్మిక నాయకులు ఆయనను కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ, గత 35 ఏళ్లుగా దేశ రక్షణ శాఖకు యుద్ధ ట్యాంకులు, ఎంపీవీలు, బీపీవీలు, వివిధ రకాల ఆయుధాలను ఉత్పత్తి చేసి అందిస్తున్న పరిశ్రమ, గత మూడు సంవత్సరాలుగా సరైన ఆర్డర్లు లేక పని లేకుండా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి తగ్గడం వల్ల కార్మికులు నిరుద్యోగంగా మారే పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను సానుభూతితో విన్న బండి సంజయ్, తాను త్వరలో ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రిని కలిసి, ఓడిఎఫ్ పరిశ్రమలో ఉత్పత్తిని పెంచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎద్దు మైలారం ఓడిఎఫ్ బిఎంఎస్ నాయకులను సంబంధిత శాఖ అధికారులతో నేరుగా కలిసేలా ఏర్పాట్లు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎం ప్రభు, యూనియన్ ప్రధాన కార్యదర్శి బాల నరసయ్య, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన : జిల్లా కలెక్టర్. ఏం.మను చౌదరి





**- వసతులపై ఆరా - గాలి , వెలుతురు ఉండేలా చూడాలి**

**- చల్లని త్రాగు నీరు ఏర్పాటు చేయాలి**

**- దివ్యాంగులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షల కేంద్రాలను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.
కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోనిమెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల మరియు టిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు -6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు



జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయ విరమణ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న...

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక ఆర్సీ సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామం పిఎసిఎస్ మాజీ చైర్మన్ తాడెం వెంగళరావు సోదరుడు హనుమంతరావు ప్రధానోపాధ్యాయ పదవి విరమణ సందర్భంగా బుధవారం రోజున తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామంలో ప్రస్తుతం ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ హన్మంత రావు ప్రధానోపాధ్యాయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చెరుకు విజయ రెడ్డి( అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తాండ్ర విజయపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రారంభమైన క్రీడలు

## జ్యోతి వెలిగించి ప్రారంభించిన షబ్బీర్ అలీ



పటాన్ చేరు మేజర్ న్యూస్ : గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం లో గస్టో 2025 పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా పోటీలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. భారత ఫుట్బాల్ మాజీ కెప్టెన్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ... క్రీడల పట్ల ,గీతం, నిబద్ధతపై ప్రశంసలను కురిపించారు. గస్టో గురించి చూసినప్పుడు క్రీడా పోటీల నిర్వహణ కోసం గీతం పలు కమిటీలను నియమించడం చూసి ఆశ్చర్యపోయాను అని తెలిపారు. ఇన్ని కమిటీలను వేయడం మరి ఎక్కడ చూడలేదు ఈ పోటీల నిర్వహణ కోసం నిర్వాహకులు- తీసుకున్నం నిజంగా ప్రశంసనీయం -అని కొనియాడారు. విశ్వవిద్యాలానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు వారి కుటుంబాలకే కాకుండా వారు చదివే విద్య సంస్థలు -దేశానికి కూడా అవార్డులు తెస్తారని- నేను విశ్వసిస్తున్నాను అని వ్యాఖ్యానించారు. గస్టోలో భాగంగా క్రికెట్ వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, కాబట్టి, త్రో బాల్, చెస్, పవర్ లిఫ్టింగ్ బాస్కెట్బాల్, వంటి ఉత్తేజ కరమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రబాను అధ్యక్షతన బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎంఈఓ వరదరాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం అనేది ఒక వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. భవిష్యత్తులో బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. ఈ స్వయం స్వపరిపాలన దినోత్సవం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భయం తడబాటు లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయండి

## రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు బేతేస్తా పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం పులి లొంక రేజింతల్ శివార్ న్యాల్కల్ మండల్ రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకొని అధైర్యం పడక ఆత్మవిశ్వాసంతో తడబాటు లేకుండా కష్టపడి చదివిన దాన్ని నెమరేసుకుని ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి ప్రతి ప్రశ్నకు జ్ఞానం జ్ఞాపక శక్తి తో తప్పులు లేకుండా మంచి చేతి వ్రాత తో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చి వారి కలలను, మీ కలలను సాకారం చేయాలని అన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి తమ కళాశాలకు తమకు విద్య బుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.

# మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేద్దాం టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి

రామాయంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలని టియుజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రం రామాయంపేట పట్టణం లోని మెదక్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సుల్తాన్ యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2011 మార్చి 10 న సీమాంధ్ర దోపిడీ పాలన పై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షలను, ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను




విధ్వంసం చేశాడని మండి పడ్డారు. టియుజేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉ ద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు




చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పి రమేష్ గౌడ్, ఉద్యమకారుల జెఎసి ఎర్ర దుర్గం పంబాల శ్రీనివాస్ , జేఏసీ రాష్ట్ర నాయకులు తుల్జ రెడ్డి,లక్ష్మి కాంతమ్మ, పి లక్ష్మీ, అన్వర్ పటేల్,టియూకేవి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద యాదగిరి, డోలక్ యాదగిరి, గంగారాం, పి శ్రీనివాస్, నర్సగల్ల పెద్దస్వామి, చర్చల చంద్రన్న ప్రసాద్, కొమ్ము శంకర్, తాళ్లపల్లి ఎల్లం,కె రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి సాగునీరు విడుదల చేయాలి

**- మూడు రోజుల్లో నీళ్లు వదలకపోతే రాజీవ్ రహదారి దిగ్బంధం చేస్తాం : గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**



కొండపాక మేజర్ న్యూస్: ఎండుతున్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందించడంలో పూర్తి వివలం విఫలమైందని మూడు రోజులలో తపస్ పల్లి రిజర్వాయర్ నుండి రైతులకు సాగునీరు అందివ్వకపోతే వేలాది మంది రైతులతో రాజు రహదారిని దిగ్బంధం చేస్తామని బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి ప్రతాపరెడ్డి అన్నారు బుధవారం కొండపాక మండలంలోని దమ్మక్క పల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను వారు పరిశీలించారు ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా మండుటల్లో కూడా నిండుకుండలా డి నాలుగు కాలువ ద్వారా కొండపాక మండలానికి 6 వేల ఎకరాల సాగుభూమికి నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదేనని ఆయన పేర్కొన్నారు నేటి ప్రభుత్వము రైతుల పంట పూర్తిగా ఎండి అప్పుల పాలు అవుతున్న రైతులను పట్టించుకున్న పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని ఆయన దేవ చేశారు కాంగ్రెస్ అసమర్ధ పాలనతో పంటలు ఎండిపోయి కాలువలు ఏడారిగా మారినాయని ఆయన అన్నారు త్వరలోనే డి నాలుగు కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు దేశానికి అన్నం పెట్టే రైతుల గోడు వారి బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవని రైతుల పట్ల కక్ష కట్టి సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని నీరు అందక పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు విలవిలలాడుతూ అప్పుడు పాలు అవుతుంటే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయమని ఆయన పేర్కొన్నారు రాబోయే రోజులలో పరిస్థితి ఇలానే ఉంటే 6 వేల ఎకరాలలో పంట పొలాలు ఎండిపోవడం ఖాయమని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి నేటి వరకు తపస్పల్లి రిజర్వాయర్ నుండి కొండపాక కాల్వకు ఒక చుక్క కూడా నీళ్లు వదలలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు రైతులు అధికారుల వద్ద ఎంత మొరపెట్టుకున్న ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన అన్నారు ప్రభుత్వ అసమర్ధ విధానాల వలన రిజర్వాయర్లను నింపకుండా చెరువులను కుంటలను చెక్ డ్యాములను నింప లేకపోవడం వల్ల బోర్లు బావులు ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు పూర్తిగా తగ్గాయని ఆయన అన్నారు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమస్యను ఎప్పటికప్పుడు అధికారుల చుట్టూ తీసుకెళ్లిన కనీసం ఒక్క చుక్క కూడా సాగునీరు వదలడం లేదని మాకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేదని విద్యుత్ సరిపోవడం లేదని నానా షాకులు చెబుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆయన మండిపడ్డారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాకు నీళ్లు తలంచకపోతున్నారని ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ నీళ్లను ఇక్కడి ప్రాంత వాసులకు వదలకుండా వేరే ప్రాంతాలకు తరలించడంపై మండిపడ్డారు కొండపోచమ్మ సాగర్ నుండి బం దా రం కెనాల్ ద్వారా కొండపాక అంకిరెడ్డిపల్లి దర్గా తిమ్మాపూర్ పరిసర గ్రామాల ప్రజలకు అందించవచ్చని ఆయన తెలిపారు గత కేసీఆర్ ప్రభుత్వం భూసేకరణ జరిగిందని ప్రభుత్వం మారడంతో పనులు పూర్తికాలేవని ఆయన అన్నారు ప్రభుత్వం పనులను పూర్తి చేసి మందారం కెనాల్ ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు సాగునీరు అందించాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే పనులు చేపట్టి మల్లన్న సాగర్ కూడవెల్లి వాగులోకి నీళ్లు వదలాలని కొండ పోచమ్మ సాగర్ నుండి ఆల్దివాగులోకి నీరును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు వీటి ద్వారా సాగునీరు రాకపోతే దాదాపుగా 5 లక్షల ఎకరాల వరకు చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతిని రైతుల అప్పుల పాలు అవుతారని వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుగుణ దుర్గయ్య మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్ ఎంపీపీ రాధాకృష్ణారెడ్డి నరసింహారెడ్డి సాయిలు తిరుపతి గొట్టే ఐలయ్య నీల వెంకటేశం శ్రీనివాస్ రవీందర్ రెడ్డి మల్లికార్జున్ అంబటి భానుచందర్ గౌడ్ ఐలయ్య స్వామి కనకయ్య గొడుగు యాదగిరి చంద్రశేఖర్ శ్రీనివాస్ భాస్కర్ మల్లేశం మజాక్ రాజిరెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వధువుకు పుస్తె మట్టెలు పంపిణీ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలో చెందిన మేర మహేశ్వరి బిక్షపతి దంపతుల కూతురు మాధురి వివాహానికి పూస్తే మట్టెలు పండ్లు పువ్వులు చీర గాజులు 50కిలోల బియ్యం వంట సామాగ్రిని పంపిణీ చేసిన ఉమ్మడి కొండపాక మండల వాసవిక్లబ్,కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పలరాజు,కాచం అనిల్,సెక్రటరీ వేముల శివప్రసాద్,కోశాధికారి కాపార్తి రాజకుమార్,పిఆర్ఓ నంగునూరి రఘువీరు,ఉప్పల పాండురంగం గ్రామ ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం,గంగిశెట్టి శ్రీనివాస్,శేఖర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మాసుల బాలయ్య(70)బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి తీసుకెళ్లడంతో మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం, మాసుల శివకుమార్, మాసుల కృష్ణ,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో రాధా కిషన్



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను బుధవారం మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందో ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్,ఇంతియాజ్ భాను, బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

## మల్లం రాజు ఆశయాలను కొనసాగిస్తాను : మల్లం సుమతి మాజీ మండల అధ్యక్షుడు, : తాజా మాజీ సర్పంచ్ కోలుగూరు



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నిరంతరంగా ప్రజాసేవ చెయ్యాలనే లక్ష్యం గజ్వేల్ మాజీ ఎంపీపీ, కొల్గూర్ మాజీ సర్పంచ్ దివంగత మల్లం రాజుకు ఉ ండేదని ఆయన ఆశయాన్ని కొనసాగిస్తానని ఆయన సతీమణి మల్లం సుమతి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో మల్లం రాజు విగ్రహాన్ని కూతురు పూజ , తల్లి కమలమ్మ , సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లం సుమతి మాట్లాడుతూ మల్లం రాజు ఐదు సంవత్సరాలు మండల పరిషత్ అధ్యక్షులుగా,మరో ఐదు సంవత్సరాలు కొల్గూర్ గ్రామ సర్పంచ్ గా పనిచేసి ప్రజలకు నిరంతరంగా సేవలందించిన నాయకుడిగాపేరు ఉందని ఆమె గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టాలు వచ్చినా క్షణాల్లో అక్కడికి చేరిపోయి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే వారన్నారు. గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్ మండల ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత ఆయనకుందన్నారు. ధనిక పేద తేడా లేకుండా సహాయం అందించినట్లు ఆమె అన్నారు. భవిష్యత్తులో మల్లం రాజు ఆశయాలను ఆయన సేవలను గుర్తుండే పోయేలా గజ్వేల్ మండలంకు సేవలందిస్తానని ఆమె చెప్పారు. కొల్గూర్ గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తంగేళ్లపల్లి ప్రభాకర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కంటూ సుభాష్ చంద్రబోస్, షహ నాజ్ సమీర్, నేతలు నక్క రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, కోనమైన కన్నా యాదవ్ గ్రామస్తులు, మల్లం రాజు అభిమానులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలతో పంట పొలాలకు నిలిచిన మహనీయుడు కేసీఆర్,

### గజ్వేల్ తాజా మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం

గజ్వేల్ మెజర్ న్యూస్ : తెలంగాణలో రైతుల కష్టాలను చూసి చలించిపోయి సర్కారు దృష్టికి తీసుకెళ్లినా... మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పంట పొలాలు ఎండిపోతున్నాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో అధికారులు నీటిని విడుదల చేశారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరం జిల్లాలతో పంట పొలాల దాహార్తినీ తీర్చిన మహనీయుడు కేసీఆర్ ఒకవైపు పంట పొలాలు ఎండిపోతున్నాయి మరోవైపు రంగనాయక సగర్లో నీళ్లు లేక అడుగట్టుతున్నాయని ఈ పరిస్థితిని చూసి తెలంగాణ రైతుల పక్షాన మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది అన్నపూర్ణ రిజర్వాయర్ మీదిగా రంగనాయక సాగర్ రిజర్వాయర్లకు తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీష్ రావు ఇటీవల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి లేక రాశారు ఆ లేఖకు ఆయన స్పందించకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడి రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు యాసంగి పంటల చేతికి వచ్చేదాకా సాగునీటి అందుబాటులో ఉండాలని గడ్చిన నాలుగేళ్ల పాటు సాగునీటి అందించిన తీరును వివరించారు ఈ క్రమంలో ఈరోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుండి రంగనాయక సాగులో గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు రిజర్వాయర్లను సద్వినియోగం చేసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఎందుకు పనికి రాదని విమర్శలు చేసిన కాంగ్రెస్



ప్రభుత్వమే నేడు అదే కాళేశ్వరం ప్రాజెక్టు తో పాటు కట్టినటువంటి అన్నపూర్ణ రంగనాయక సాగర్ రిజర్వాయర్ ద్వారా గోదావరి జిల్లాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరు అందించడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని ప్రజలు గమనిస్తున్నారు ఇప్పటికైనా అబద్దాలాడుతూ అబద్ధాల మీద ప్రభుత్వ పరిపాలన చేస్తామనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలుడు ఖాయమని అబద్ధపు మాటలు చెప్పి ఆరు గారెంటీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజల బాగుబోగుల గురించి సంక్షేమ పథకాల అభివృద్ధి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలని కోరారు.

## గాంధీ భవన్లో మెదక్ పార్లమెంట్ ముఖ్యనేతలతో సమీక్ష సమావేశం

### - కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకం
### - సమావేశం పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావ్

గజ్వేల్ మేజర్ న్యూస్: ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ,మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను





ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## క్రీడా పోటీలతో మహిళలు ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

### : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



పోటీలో పాల్గొని చెస్ , క్యారమ్స్ ఆడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మ విశ్వాసం పొందడంతో పాటు మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు అందజేయున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, క్యారమ్స్, టెన్నికాయిట్, స్లో అండ్ ఫాస్ట్ వాక్, బ్లోయింగ్ బెలూన్స్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, సెంట్రల్ యూనియన్ కార్యదర్శిలు నిర్మల రాజకుమారి, టిఎన్జీవో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేల్పూర్ రవి ,అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ ,సెంట్రల్ యూనియన్ ఆఫీస్, జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలతో భవిష్యత్తు అంధకారం..



బెజ్జంకి,సూర్యన్యూస్: చదువుకునే వయసులో చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని పోలీసులు విద్యార్థులకు సూచించారు.బుధవారం మండల పరిధిలోని గుండారం ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో మహిళల కోసం ఉన్న చట్టాలు,ర్యాగింగ్ ఈవ్ టీజింగ్,ఫోక్సో, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లా షీటీమ్ బృందం సభ్యులు కిషన్,హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్,జిల్లా షీ టీమ్ బృందం మహిళా కానిస్టేబుల్ మమత,కానిస్టేబుల్ ప్రవీణ్, లక్ష్మీనారాయణ,బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## లార్వా ఉత్పత్తి చెందకుండా

### చెరువులో ఆయిల్ బాల్స్ విడుదల



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని చెరువులో కుంటల లో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా శానిటేషన్ అధికారులు చర్యలు చేపట్టారు.కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కుంటలు చెరువులు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ విడుదల చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు స్థానికులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మోడల్ స్కూల్ లో ప్రవేశాలు

● -సమగ్ర కార్యాచరణ రూపొందించాలి : అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మోడల్ స్కూల్ లలో విద్యార్థుల ప్రవేశాలను ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్ పాల్స్ , విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు . కలెక్టరేట్ మినీసమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు , ఇంజినీరింగ్ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాలను గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు, భవిష్యత్ ప్రణాళికలు, మోడల్ స్కూల్స్ అభివృద్ధి, నిర్మాణ పనులు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలపై ఆన్ లైన్ లోప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు . ప్రతి మోడల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రవేశాలు వుండాలని అన్నారు . కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తెలంగాణా మోడల్ స్కూల్స్ లలో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు %-% హాస్టల్, భోజన వసతులు, తరగతి గదుల మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు . ప్రతి పాఠశాలలో ప్రవేశాల గరిష్ట లక్ష్యాలను నిర్దేశించి, అవి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా నిధులను ఉపయోగించి పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల కోసం ఖర్చు చేయాల్సిన ఆవశ్యకతను జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు . సమగ్ర శిక్ష పథకం కింద అందుతున్న నిధులు, వాటి వినియోగం, పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు , పాఠశాల వారీగా సివిల్ వర్క్స్ పురోగతిని పరిశీలించి, ఇంకా పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని ఆదేశించారు . మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ అనురాధ

- పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు - పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ - 2023 అమలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను బుధవారం రోజున సిపి అనురాధ పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా

● కమలాయపల్లిలో కాలువల పరిశీలించిన ఎంపి ● త్వరలోనే సాగునీటి సమస్య పరిష్కరిస్తా

● భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



మద్దూరు/మేజర్ న్యూస్ : ఉమ్మడి మద్దూర్ మండలంలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మద్దూర్ మండలంలోని కమలాయపల్లి, గ్రామం మీదుగా తపాస్ పల్లి రిజర్వాయర్ దేవాదుల కాలువ. రంగనాయక సాగర్ కాలువలను మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డితో కలిసి ఆయన కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని కమలాయపల్లి, గ్రామం మీదుగా తపాస్ పల్లి రిజర్వాయర్ కాలువ,రంగనాయక సాగర్ కాల్వ. రెండు ఉన్నాయి. దీంట్లో రంగనాయక సాగర్ నుండి సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రజలకు సాగునీరు అందుతున్నాయని, తమకు కూడా సాగునీరు అందించాలని జనగామ నియోజకవర్గంలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, గ్రామస్తులు కోరడంతో కాలువల వద్దకు వచ్చి పరిశీలించి అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రైతులకు సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ని రేపు కలవనున్నట్లు ఆయన తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఏ నష్టం లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ రావు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి ,కంచ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ , పార్టీ నాయకులు కార్యకర్తలు అర్జున్ పట్ల కమలాయపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ఫిర్యాదుతో రోడ్డు కబ్జా చేసిన వారిపై కేసు నమోదు

జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామానికి చెందిన పలువురు మంత్రి కుంటకు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు మార్గాన్ని అక్రమంగా ఆక్రమించారని మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ ఇచ్చిన ఫిర్యాదు పై బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి వారిపై కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన ఎస్కే ఉస్మాన్, ఎస్కే సలీం, ఎస్కే జహీర్ తదితరులతో కలిసి పంచాయతీరాజ్ రోడ్డు మార్గాన్ని జెసిబి తో అక్రమంగా తవ్వడమే కాకుండా ఆక్రమించేందుకు ఉపక్రమించారని సమాచారంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేయాలని కుట్రలు పనితే ఉపేక్షించేది లేదని కమిషనర్ జైత్రం నాయక్ హెచ్చరించారు.

## కొల్చారం మండలంలో పర్యటించిన జిల్లా విద్యాధికారి



కొల్చారం మేజర్ న్యూస్ . కుల్చారం మండలంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని టీజీ డబ్ల్యూ ఆర్ ఐ ఈ ఎస్ పాఠశాల కేజీబీవీ పాఠశాల మరియు కుల్చారం బీసీ హాస్టల్ మరియు ఎస్సీ హాస్టల్ రంగంపేట విద్యార్థినీ విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలన తరగతి గదులు విద్యార్థులకు ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. పాఠశాల హాస్టల్ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి.అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించార రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు సి ఆర్ పి సాయికుమార్ ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంకర్ లో గంజాయి.. అక్రమ రవాణా

- సినిమా లెవల్లో స్మగ్లింగ్
- కోటి విలువైన 205 కిలోల గంజాయి పట్టివేత
- ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.సెప్టిక్ ట్యాంకర్ సీజ్



పటాన్ చేరు మేజర్ న్యూస్ : గంజాయి అక్రమ రవాణాను ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తున్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు, చాకచక్యంగా ఎవరికి అనుమానం కలగకుండా సెప్టిక్ ట్యాంకర్ లో 1.02 కోట్ల విలువచేసే రెండు వందల ఐదు కిలోల గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న మహారాష్ట్ర సోలాపూర్ కు చెందిన దీపక్ నాగ్ నాథ్ గోయ్ అనే వ్యక్తి నారాయణఖేడ్ ప్రాంతవాసి భీమ్ సింగ్ మాధవ్, కు చెందిన సెప్టిక్ ట్యాంకర్ తీసుకువెళ్లి అందులో గంజాయిని తరలించడానికి మాస్టర్ ప్లాన్ వేశారు, సెప్టిక్ ట్యాంకర్ అయితే ఎవరికి అనుమానం రాదని ఆలోచనతో గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను చాకచక్యంగా బుధవారం నాడు పటాన్చెరు సమీపంలోని కొల్లూరు ప్రాంతం నుండి వెళ్తున్న సెప్టిక్ ట్యాంకర్ ను డిటిఎస్ సిఐ దుబ్బాక శంకర్ టీమ్ సభ్యులు కలిసి పథకం ప్రకారం పట్టుకున్నారు. సెప్టిక్ ట్యాంకర్ లో ఎవరికి అనుమానం కలగకుండా చెత్త ,ప్లాస్టిక్, పని స్థలాల్లో వాడే హెల్మెట్లు, కప్పి గంజాయిని తరలిస్తున్న గంజాయి స్మగ్లర్లు, అని మీడియా సమావేశంలో తెలిపారు.

గంజాయిని పట్టుకున్న టీమ్ ను అభినందించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలహాసన్ రెడ్డి ,మెదక్ డిప్యూటీ కమిషనర్ జే.హరి కిషన్ ,అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాస్ రెడ్డి ,ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్ నవీన్ చంద్ర.